జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-గుంటూరు : గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పడి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గుంటూరు నగరంలోని శారదా కాలనీ 148వ సచివాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీఆర్ఆర్ కిషోర్, రీజినల్ కో ఆర్డినేటర్ తోట మహేష్, జిల్లా అధ్యక్షుడు తాడిబోయిన రాజేష్, ప్రధాన కార్యదర్శి అనిల్ రాథోడ్, మహిళా అధ్యక్షులు గోలి ధనలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ జాన్ బెన్‌హర్, కమలహాసన్, హరికృష్ణ, శిరీష, విజయలక్ష్మి, నగర ప్రధాన కార్యదర్శి బుల్లయ్య, పర్చూరు అనిల్ కుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం అందజేత

విశాలాంధ్ర-గుంటూరు : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలలో భాగంగా 3వ రోజు సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ గనిక ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో గుంటూరు అన్నదాన సత్రం వద్ద పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డు డైరెక్టర్ కొప్పుల విజయమాధవి, ఆర్ అండ్ బీ రాష్ట్ర డైరెక్టర్ పిల్లి మేరీ, అన్నదాన సత్రం డైరెక్టర్ దుర్గా దేవి, వార్డు మహిళా ప్రెసిడెంట్ జొన్నలగడ్డ రత్నకుమారి, శిరీష, కారసాని శివపార్వతి, వెంకాయమ్మ, వెంకట్, మారేట్ల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పోరాటం నేటి తరానికి ఆదర్శం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మ గాంధీ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని, అటువంటి మహానుభావుని పోరాట స్ఫూర్తితో రెల్లి కులస్థుల అభివృద్ధికి కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ యలమంచిలి సామ్రాజ్యం పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిన్నా టవర్ సెంటర్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశంలోని గ్రామాలు..పట్టణాలు ఏవిధంగా బాగుపడాలి.. నిరుద్యోగ సమస్య ఏవిధంగా పోవాలి.. ఏవిధంగా మత సామరస్యాన్ని పాటించాలి.. ప్రజాస్వామ్యంలో ప్రజలను ఏవిధంగా పరిరక్షించుకోవాలని అనే వాటిపై ఆలోచన చేసిన మహోన్నతుడు గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం మహిళా నాయకులు పి.రాణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం...

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మహాత్ముడి స్ఫూర్తితో బానిస సంకెళ్ళ మధ్యలో నలుగుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జరిగిన అన్యాయాన్ని ప్రతి పౌరుడికి తెలియజేసి వైసీపీ నీచ రాజకీయాన్ని ఎండగడతాం అని పౌరుడి స్వేచ్ఛ స్వాతంత్రాలను హరిస్తున్న పోలీసులు కూడా తాము చేస్తున్నది ఎంతవరకు సబబో మనసాక్షిని అడగాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం జాతిపితకు నివాళులర్పించిన అనంతరం సాయికృష్ణ చేతులకు సంకెళ్లు వేసుకొని చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపు కేసులను ఖండిస్తూ "ప్రజాస్వామ్యమా నువ్వెక్కడ-రాజ్యాంగమా నీ విలువెక్కడ" పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. మహాత్మా గాంధీజీ స్ఫూర్తితో అహింసా మార్గంలో పోరాడుతూ పౌరసమాజాన్ని మేలుకొల్పుతామని అన్నారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, వలివేటి కృష్ణ, లంకా మాధవి పాల్గున్నారు.

లోకేష్‌కు కొమ్మారెడ్డి సంఘీభావం

విశాలాంధ్ర-తాడేపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఢిల్లీలో సత్యమేవజయతే ఒక్క రోజు నిరాహార దీక్ష చేస్తున్న నారా లోకేష్‌ను సోమవారం తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, గుంటూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, తెలుగు యువత నాయకులు కొల్లి సురేష్‌లు కలిసి సంఘీభావం తెలియజేశారు.

ప్రజా నాట్యమండలి బృందం ఆట-పాట

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పి అండ్ టి సొసైటీ 60 వసంతాల సందర్భంగా సోమవారం తెలంగాణ ప్రజా నాట్యమండలి బృందం పల్లె నరసింహం సారధ్యంలో తమ ఆట పాటలతో ప్రేక్షకులను ఉత్తేజపరిచారు. ప్రజా నాట్యమండలి "ప్రతి గుండె ప్రతిధ్వని" అనే పాటతో నరసింహం బృందం బొల్లిముంత కృష్ణ సారధ్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులర్పిస్తూ బృందం పాటలు గానం చేశారు. గాయకులు కె.శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణ, కె.ఉప్పలయ్య, కె.రవి, జి.రమేష్, వి.లలిత, బి.వసంత, కె.శాంత, ప్రేమలతలు ఆట పాట ద్వారా ప్రేక్షకులను ఆనందింపజేశారు.

ధర్మాగ్రహ దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్న కె.రామకృష్ణ, జంగాల, కోట మాల్యాద్రి

న్యాయదేవత వేషధారణ చిన్నారితో సీపీఐ బృందం

జగన్ విజ్ఞత ప్రదర్శించాలి

- మోదీ, జగన్‌లను గద్దెదించే వరకు పోరు
- ధర్మాగ్రహ దీక్షలో కె.రామకృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అంశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విజ్ఞత ప్రదర్శించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. రాష్ట్ర గవర్నర్‌కు తెలియజేయకుండా... కనీసం ఆధారాలు కూడా లేకుండా ఒక మాజీ ముఖ్య మంత్రిని జైలుకు పంపడం సరైంది కాదని అన్నారు. దీనిని రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర హక్కుల సంఘాలు, మేధావులు అందరూ ముక్త కంఠంతో ఖండిస్తున్నారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గుంటూరు హిందూ ఫార్మసీ కళాశాల ఎదుట చేపట్టిన 36 గంటల ధర్మాగ్రహ దీక్ష శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలతో కలిసి రామకృష్ణ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా దీక్షకు మద్దతు తెలియజేస్తూ ప్రసంగించారు. రాష్ట్రంలో సీఐడీ జగన్ ప్రైవేటు సైన్యంలా పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐడీ బదులు జేపీసీ అని పేరు పెట్టుకుంటే బాగుంటుందని సలహా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్న వారిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు కమ్యూనిస్టులు అమ్ముడుపోయారంటూ సజ్జల చేత చెప్పిస్తున్నారని జగన్‌కు దమ్ము ధైర్యం ఉంటే తానే స్వయంగా మీడియా ముందుకు వచ్చి తమపై ఆరోపణలు చేయాలని సవాల్ విసిరారు. మీరే అదానీకి అమ్ముడుపోయారని... అదానీ ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రాన్ని ఆయనకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

మోదీ, అమిత్ షా సహకారంతోనే...

చంద్రబాబు అరెస్టు వెనుక కేంద్రంలోని నరేంద్ర మోదీ, అమిత్ షా సహకారం ఉందని రామకృష్ణ స్పష్టం చేశారు. వారికి తెలియకుండానే చంద్రబాబు అరెస్ట్ వ్యవహారం జరిగిందా అని ప్రశ్నించారు. కేంద్రం సహకారంతోనే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఆందోళన చెందుతుంటే కేంద్రంలో పెద్దలు చోద్యం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర నిఘా విభాగం పనిచేయడం లేదా... రాష్ట్రంలో బీజేపీ లేదా అంటూ ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. ఆయా అంశాలను ప్రజలకు వివరించి ప్రభుత్వాల తీరును ఎండగడతామన్నారు. కోర్టులో న్యాయం గెలుస్తుందని, చంద్రబాబు బయటకు వస్తారని చెప్పారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వా లను గద్దెదించే వరకు పోరాటం కొనసాగుతోందని స్పష్టం చేశారు. తొలుత దీక్షా శిబిరానికి సంఘీభావం తెలియ జేసిన టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, సత్తెనపల్లి ఇన్‌చార్జ్ వైవీ ఆంజనేయులు ప్రసం గించారు. అనంతరం దీక్షాపరులు కళ్ళకు నల్లరిబ్బన్‌లు కట్టుకుని న్యాయమా నీవెక్కడ.. అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో నాన్ పొలిటికల్ జేఏసీ నాయకులు పీవీ మల్లికార్జునరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, సీపీఐ నగర కమిటీ నాయకులు రావుల అంజిబాబు, చల్లా మరియదాసు, సమితి సభ్యులు నూతలపాటి వెంకటేశ్వరరావు, వలి, దూపాటి వెంకటరత్నం, ఆకిటి రామచంద్రుడు, చెవుల పున్నయ్య, దూపాటి వెంకట రమణ, చిన్నపోతుల శ్రీనివాసరావు, చల్లా మరియదాసు, కొండయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు మహాత్మాగాంధీ : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సత్యం, అహింసను ఆయుధంగా చేసుకొని బ్రిటీషు వారిని భారతదేశం నుండి పారద్రోలి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సాధించిన మన జాతిపిత మహాత్మాగాంధీ చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ 154 జయంతి సందర్భంగా సోమవారం స్థానిక జిన్నా టవర్ సెంటర్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాలతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు సజీలా, బాలవజ్ర బాబు, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాస రావు, సిహెచ్. శ్రీనివాస్, యంహెచ్ఓ డా.భాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో చంద్రశేఖర రావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూధన రావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, పంచాయితీ రాజ్ ఎస్.ఇ బ్రహ్మయ్య, జిల్లా పరిశ్రమల శాఖ డీడీ సుధాకర్, గనులు, భూగర్భ శాఖ డీడీ వందనం, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, సమగ్ర శిక్ష ఏపీడీ విజయ లక్ష్మీ, డీఆర్డీఏ ఏ.ఓ వెంకట్రావు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్ముడుపోయింది మీరే...

సజ్జల వ్యాఖ్యలపై జంగాల ఆగ్రహం

విశాలాంధ్ర-మంగళగిరి : చిన్నకాకాని గ్రామంలోని పెద్దబడి సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం సాయంత్రం సీపీఐ, టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ క్యాండిల్ ర్యాలీలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాలపైన దుర్మార్గపు చర్యలను అవలంబిస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నియంతల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ఆస్తులన్నీ గౌతమ్ అదానీకి కట్టబెట్టుతూ రాష్ట్ర సంపద మొత్తం నరేంద్ర మోదీ, జగన్‌మోహన్ రెడ్డి, అనిల్ అంబానీ, గౌతమ్ అదానీ దోచుకుంటున్నారన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టులు చంద్రబాబుకి అమ్ముడుపోయారని అంటున్నాడని, మీ ముఖ్యమంత్రి మీ రాష్ట్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ గౌతమ్ అధానీలకు అమ్ముడుపోయి ఆస్తులు మొత్తం గౌతమ్ అదానికి, అనిల్ అంబానీలకు దోచిపెడుతూ రాష్ట్రాన్ని రాజధాని లేకుండా సర్వనాశనం చేస్తూ పోస్కో కంపెనీలకు బడా కార్పొరేటర్లకు అమ్మేస్తూ సంపదలో వాటాల పంచుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ ఎంపీలను, రాజ్యసభ సభ్యులను అమ్ముకున్నదెవ్వరూ... మీరు కాదా అని ప్రశ్నించారు. గౌతమ్ అదానికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఆస్తులు మొత్తం గౌతమ్ ఆదానీకి కట్టబెడుతుంది మీరు కాదా అని నిలదీశారు. కమ్యూనిస్టులను కొనే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని... కొనేవాడు పుట్టబోడు కూడా అని ఘాటుగా విమర్శలు చేశారు. కేసులకు భయపడి రాష్ట్రాన్ని నరేంద్ర మోదీ ముందు తాకట్టు పెట్టి మీ జగన్‌మోహన్ రెడ్డి సాగిలపడి నమస్కారాలు పెడుతున్నాడని అన్నారు. చంద్రబాబు నాయుడికి, లోకేష్‌కి వస్తున్న ప్రజాదరణ చూసి జగన్‌కి మతిభ్రమించి ఎవరైతే ఎదురు తిరుగుతారో వాళ్ళందర్నీ అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాక్షసత్వంగా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు తరిమి తరిమి కొడతారని జంగాల అన్నారు. ఈ క్యాండిల్ ర్యాలీలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మరియదాసు, కటారి జేసుదాస్, మచ్చ వెంకట గిరి, భవన ఋషి, బొర్రా సాంబశివరావు, గోపి, సీపీఐ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై హర్షం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో ఆమోదింపబడిన కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏపీ జీఈఏ జిల్లా కార్యాలయం నందు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పఠాన్ హుస్సేన్ ఖాన్, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ కార్యదర్శి శివారెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర, తెనాలి : స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సోమవారం ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు విస్తృతంగా నిర్వహించారు. తెనాలి గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహానికి పలు పార్టీల వారు, విద్యా సంస్థలు, ప్రభుత్వం తరఫున అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పట్టణంలో జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొని గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. నేటి యువతరం స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో చరిత్రను అధ్యయనం చేయాలన్నారు.

తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం, తెనాలి పురపాలక సంఘం, తాహసీల్దారు కార్యాయలం, తెనాలి సబ్ కోర్టులో తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పలు కళాశాలల్లో, పాఠశాలల్లో గాంధీజయంతి కార్యక్రమాలు జరిగాయి.

భవ్యశ్రీ నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాల పురంలో భవ్య శ్రీ అనే యువతిని మానవత్వం మరిచి అతి క్రూరంగా హింసించి హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఏకే ఫౌండేషన్ చైర్మన్ ఎస్.కే.ఆశా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఏకే ఫౌండేషన్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం భవ్యశ్రీకి జరిగిన అవమానియా సంఘటనను నిరసిస్తూ అమె మృతికి కారకులైన వారిని శిక్షించాలని కోరుతూ స్థానిక మహిళలతో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా మాట్లాడుతూ మహిళలపై అనేక దాడులు జరుగుతున్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఆమె కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ నాగేంద్ర సింగ్, కమిటీ సభ్యులు నాగరాజు, కరిముల్లా, ఆరిస్ నారాయణ, స్రవంతి, సుజాత, సివమ్మ, సుల్తానా, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

శరణాలయంలో బాలబాలికలకు అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకాని ఫైన్ ఆనంద శరణాలయంలో యాదవ సంఘం నాయకులు స్వర్గీయ తాడిబోయిన గంగాధర్ యాదవ్ వర్ధంతిని పురస్కరించుకొని తాడిబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, వైసీపీ నాయకులు తోట శ్రీనివాస్ యాదవ్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గంగాధర్ యాదవ్ యాదవుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు. గంగాధర్‌లోని సేవా దృక్పథాన్ని వారి బ్రదర్స్, కుమారులు అలవర్చుకొని సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దొడ్డక కృష్ణ, దానబోయిన నాగయ్య, అన్నపరెడ్డి రామకృష్ణారెడ్డి, తాడిబోయిన సుబ్బారావు, తోట సాంబ, మునగాల చంద్రశేఖర్, తాడిబోయిన సురేష్ యాదవ్ అండ్ బ్రదర్స్, తోట తరుణ్, విష్ణు, బీజేపీ నాయకుడు తుల్లిమిల్లి శ్రీనివాస్, బాపనపల్లి సుబ్బారావు సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

8న వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అధ్యక్షతన ఈ నెల 8వ తేదీన గుంటూరు జిల్లా తాడేపల్లి నందు శ్రీఫార్చ్యున్ గ్రాండ్‌లో వెనుకబడిన తరగతుల రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. సోమవారం స్థానిక చుట్టుగుంట ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. బీసీ భవన్ నిర్మాణం, మహిళ రిజర్వేషను బిల్లు, ఓబీసీ మహిళలకు 33 శాతం వాటాని బిల్లు చేర్చక పోవటాన్ని గర్హిస్తు తీర్మానం, 2024 సార్వత్రిక ఎన్నికలలో అనుసరించవలసిన పాత్ర, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ, సభ్యత్వ నమోదు, బీసీల సమస్యలను విస్తృత స్థాయి సమావేశంలో చర్చించి, నిర్ణయాలు తీసుకొని ప్రజా బాహుళ్యంలోకి తీసుకువెళ్ళాలని సంకల్పించామని తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆలోచనలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :మహాత్మ గాంధీ సందేశాలు, ఆలోచనలు ఈ దేశ ప్రజలకు ఆదర్శవంతమైనవని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అమరావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేల మహమ్మద్ ముస్తఫా, డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజీల, కమిషనర్ కీర్తి చేకూరి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా, కార్పొరేటర్లుతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డొక్కా మాణిక్యరవ ప్రసాద్ మాట్లాడుతూ గాంధీ ఆలోచనలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్న ఉద్దే శ్యంతో 'గాంధీ మళ్ళీ పుట్టాలి'అంటూ అమరావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మని కొనియాడారు. ప్రముఖ రచయిత కల్లూరి భాస్కర్ మాట్లాడుతూ అసంఘటితమైన సమాజాన్ని సంఘటితం గాంధీ చేసి చూపించారని అన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల కృషి అభినందనీయం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి పాటు పడుతున్న పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎంతో అభినందనీయమని, కరోనా వంటి ఆపద సమయాలలో వీరు చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పట్టణ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు పురపాలక సంఘం సమకూర్చుతుందని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు పని చేసి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. స్వచ్ఛతహి సేవా కర్యాక్రమంలో భాగంగా పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులు మెమెంటో, శాలువా, పూల దండలతో పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ప్రారంభంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ సిబ్బంది చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్ యం.జస్వంతరావు, కౌన్సిలర్లు దుబాయ్ బాబు, ఇస్మాయిల్, అనిల్ వైసీపీ నాయకులు తాడిబోయిన రమేష్, కుక్కల వాసు, శానటరీ ఇన్‌స్పెక్టర్లు ఏ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, వై.అనుపమ, జి.ప్రసాద్, షేక్ బాజీ హుస్సేన్, కల్చరల్ కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకట్ శానిటరీ సెక్రటరీలు, నగరదీపికలు, మెప్మా, సీఎంఎంలు, ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనతో గాంధీ ఆత్మ క్షోభిస్తుంది

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో జగన్ రెడ్డి పరిపాలన వల్ల జాతిపిత మహాత్మ గాంధీజీ ఆత్మక్షోభిస్తుందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జగన్ రెడ్డి అరాచకాలు అకృత్యాలను ఎండగట్టాలని కోరుతూ మార్కెట్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి సాగిస్తున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. మహాత్మ కలలు కన్న స్వరాజ్యానికి జగన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నాడని మండిపడ్డారు. న్యాయం జైల్లో ఉందని, అన్యాయం యథేచ్ఛగా బయట తిరుగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తే రేపటి తరాలకు ఏం నేర్పిస్తారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫిరోజ్, సొపాటి రత్నం, క్రోసూరి సతీష్, చింతకాయల రామారావు, నిశంకర అమర్నాథ్, బొక్కిసం శివరాం, కొండెపు శేఖర్, సయ్యద్ జిలాని, గంగులూరి నవీన్, మార్క్ గంట కిరణ్, నల్లమేకల శ్రీను, అస్గర్, షేక్ సిరాజ్, బండ్లమూడి మధు, సోములు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలో మురుగు నీరు రాకుండా చూడాలని నిరసన దీక్ష

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని చిర్రావూరు లైబ్రరీ సెంటర్‌లో సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రైతుకు తోడుగా అఖిలపక్ష పార్టీలు అనే పేరుతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు సీపీఐ, సీపీఎం, టీడీపీ, బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు మాట్లాడుతూ సీఎం నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ పంట కాలువ మురుగుమయమైందని అన్నారు. కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, నూతక్కి, రామచంద్రపాలెం వరకు ఈ పంట కాలువ విస్తరించి ఉందని, గతంలో సాగునీటి సంఘాలు ఈ పథకం నిర్వహణ బాధ్యతలు చేపట్టేవని ప్రస్తుతం రైతులే చూసుకోవాల్సి వస్తోందని అన్నారు. సమీప బహుళ అంతస్థుల నుంచి వచ్చే మురుగును పంట కాలువలోకి వదిలేస్తున్నారని, దీంతో మొక్క ఎదుగుదల లేక దిగుబడిపై ప్రభావం పడుతోందని అన్నారు. సాగునీటిని విడుదల చేసే మోటార్లు సైతం మరమ్మతులు చేయాల్సి రావడంతో ఖర్చులు భరించలేక రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, కమిటీ అధ్యక్షులు అంకం ఖాళీ, ఉపాధ్యాక్షులు పోకల శివయ్య, సీపీఐ తాడేపల్లి మండల కార్యదర్శి మునునూర్ సుహాస్, పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తాడేపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రావణకాండ చేస్తున్న జగన్

- 2024లో మోదీ, జగన్ ప్రభుత్వాలను తరిమికొట్టాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడిని జగన్ నరేంద్ర మోదీతో కలిసి ఇబ్బందులుపాలు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో సత్యమేవ జయతే దీక్ష సోమవారం మంగళగిరి పట్టణంలోని వైష్ణవి వైదేహి కళ్యాణమండపం పక్కన కొనసాగింది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెనాయుడు మహాత్మా గాంధీ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దీక్షను ప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టాభిరామ్, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, శాసనమండలి మాజీ స్పీకర్ ఎం.షరీఫ్‌లు దీక్షలో కూర్చున్నారు. ముప్పాళ్ల నాగేశ్వరరావు, పార్టీ నాయకులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటిని కుప్పకూల్చేసిందన్నారు. ప్రజల పక్షాన ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజెప్పే వ్యవస్థలను మూసివేసిన జగన్‌మోహన్ రెడ్డి పచ్చి నియంతగా, అవకాశవాదిగా మారారన్నారు. ప్రజాస్వామ్య విలువల్ని మంటగలిపి తప్పును తప్పు అని చెప్పే కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, అగ్రిగోల్డ్ బాధితులు తదితర సంఘాలను అనుమతుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం కన్నా దారుణమైన పరిస్థితులు నేడు రాష్ట్రంలో కనిపిస్తున్నాయన్నారు. కేంద్ర పెద్దల మద్దతు లేకుండా వారి సహకారం లేకుండా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసే దమ్ము ధైర్యం ఒక బెయిల్ మీద కొనసాగుతున్న ముఖ్యమంత్రికి సాధ్యమా అని ప్రశ్నించారు. జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్లుగా కేంద్రం నుంచి వేల కోట్లు అప్పులు తెస్తూ ఎక్కడా అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలోకి నెట్టారని, దీన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. దీనిపై ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనపై ఉద్యమం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, జగన్‌మోహన్ రెడ్డిని గద్దె దించే వరకు పోరాటం కొనసాగిస్తామని ముప్పాళ్ల అన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చుట్టుపక్కల ఉన్న కొండలన్నీ తోముకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజా స్వామ్యం కోసం చేస్తున్న ఈ పోరాటానికి సీపీఐ టీడీపీకి భాగస్వామిగా ఉంటుందని చెప్పారు. సీపీఐ మంగళగిరి నియోజ కవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అన్నవరపు ప్రభాకర్, జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, పత్తివరపు వెంకట శివప్రసాద్, కాబోతు ఈశ్వరరావు, శంకర్రావు, ఆర్ధల వెంకట్రామయ్య, పొదిలి మరియదాసు, పంతగాని మరియదాసు, శ్రీనివాసరావు, బుర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, తమ్మిశెట్టి జానకి దేవి, ఆకుల జయసత్య, ఆరుద్ర భూలక్ష్మి, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL DISTRICT JUDGE, KRISHNA DISTRICT, AT :: VIJAYAWADA

IA No.561 of 2023
IN O.S. NO. 105 OF 2018

Between:
Sri. Meesala Brahmanjaneyulu And 3 others
...Petitioners / Plaintiff
AND
M/S. Care and Share Charitable Trust Represented by its Chairman Noel Harper and 14 others
....Respondents/ Defendants
16. Mr. Aluri Nagesh
...Respondent Nos. 16/ Proposed Defendants No.16.

To,
16. Mr. Aluri Nagesh, S/o. Aluri Subba Rao, R/o. H. No. 2-87/1, mandadam Village, Thullur Mandal, Guntur District, Andhra Pradesh. (RESPONDENT NOS. 16/ PROPOSED DEFENDANTS NO.16).

Please take notice that the Petitioners/Plaintiffs filed the above Petitions i.e. I.A.No. 561 OF 2023 under Order 1 Rule 10 of C.P.Cin O.S.105 of 2018 on the file of Hon"ble XII Addl. District Judge, Krishna District at Vijayawada against above mentioned Respondent No. 16/Proposed Defendant No. 16 in the above said suit. The said I.A stand posted on 19-10-2023 for your appearance. Therefore you should be present in person or through Advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the same will be decided on merits.

By Order of the Court.

Sd/- V.SRINIVAS, MOHAN RAO & P.SRINIVAS, Advocates
Resi:H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

భూ హక్కు పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో సోమవారం వినుకొండ రూరల్ మండలం వారి వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలం లోని 11 గ్రామాలకు గాను 5033 మంది రైతులకు 17909.11 ఏకరాల భూమికి గల హక్కు పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతు కంటున్న కల నెరవేరుతుందన్నారు. గ్రామాల రైతులకు హక్కులు కల్పించేలా ప్రభుత్వం ద్వారా పట్టాలు పంపిణీ చేయటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

ఢిల్లీ దీక్షలో డా.శ్రీనివాస్

విశాలాంధ్ర-గురజాల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి కేంద్ర కారాగారంలో అక్రమ అరెస్టుకు నిరసనగా గాంధీ జయంతి సందర్భంగా చేపట్టిన దీక్షకి మద్దతుగా ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన సత్యమేవ జయతే దీక్షలో గురజాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతిపిత జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బెల్లంకొండ: గాంధీ జయంతి సందర్భంగా బెల్లంకొండ ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెంటాల సాంబయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాదరావు, తాసిల్దార్ కోటేశ్వరరావు నాయక్, ఎస్సై శ్రీహరి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తన శాంతియుత పందాలో మెడలువంచి అనంతభారతావనికి స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు.

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజి జయంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్నంలోని ఐలాండ్ సెంటర్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ దూదేకుల ఖాసీం సైదా, మండల ఉపాధ్యక్షులు బయ్యవరపు రమేష్, బేతంచర్ల ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శిలు కంభంపాటి ముక్కంటి, గుర్రం కోటేశ్వరావు, ఆవుల వెంకట రమేష్, పెదకొలిమి కిరణ్, జానపాడు గ్రామ అధ్యక్షులు పసుపులేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర-మాచర్ల: జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గొట్టిముక్కల రామదాసు, బత్తుల కోటేశ్వరరావు, వెనగంటి చిన్న రామయోగి, మంజుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో అన్ని గ్రామసచివాలయాలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన జయంతి వేడుకలలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.అంకారావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బొడ్డు రాయి సెంటర్ లో, బిసి కాలనీలో గల మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన మహాత్ముని జయంతి వేడుకలలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం, బిసి సంక్షేమ సంఘం నాయకులు, గ్రామపెద్దలు పాల్గొని గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహశీల్దార్ బాల వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ మాదిరాజు చంద్రశేఖర్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, వైసిపి యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు పడాల శివారెడ్డి, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు గొడవర్తి వెంకటేశ్వర్లు, పసుమర్తి ఆదినారాయణ, పాదర్తి రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని ములకలూరు గ్రామంలో సర్పంచ్ కంచర్ల వెంకటేశ్వర్లు, ఆయుష్ వైద్యాధికారి ఆర్ శ్రీనివాస్, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కంచర్ల నారాయణ, విద్యా కమిటీ చైర్మన్ సూరాబత్తిన వీరయ్య,కంచర్ల శ్రీనివాసరావు,జిల్లెల్ల మూడి ప్రసాదు, కొలిశెట్టి సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర-గురజాల: స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బాపూజీ చిత్ర పటానికి తహశీల్దారు దానియేలు పూల మాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ చేసిన త్యాగం, భావి భారత పౌరులకు చూపిన మార్గదర్శకాలను ప్రతిఒక్కరు తెలుసుకోవాలని ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శావల్యాపురం: జాతిపిత మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని ప్రపంచంలోని అనేక దేశాలు, అనేక మంది అనుసరిస్తున్నారని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో సోమవారం జాతిపిత మహాత్మ గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని కారుమంచి పంచాయతీలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గ్రామ సభకి ముఖ్య అతిథిగా ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు, ఇడపలపాటి హనుమంతరావు, కొణంకి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తన సిద్ధాంత బలంతో రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ధీరుడు గాంధీ అయితే..గాంధీ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచి ప్రజల అభిమానం పొందారని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో గాంధీ, శాస్త్రిల జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ గాంధీ జన్మదినాన్ని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా పాటించాలంటూ ఐక్యరాజ్య సమితి తీర్మానించి ఆ దిశగా అహింసా సందేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పటం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కొండా వివరామిరెడ్డి, సదాశివం, సింగరయ్య, భాగ్యలక్ష్మి ఉన్నారు.

విశాలాంధ్ర-మంగళగిరి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేవస్థానం సెంటర్లోని గాంధీజీ విగ్రహానికి కూడా నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. రేమినిశెట్టి హనుమంతరావు, కొప్పాకుల కృష్ణారావు చౌదరి, కూర్మాల రాధిక, గోలి సాంబశివరావు, చిలకా కార్తీక్, గండికోట వెంకయ్య, దేశబోయన మోహనరావు, గుడిపాటి అర్జునరావు పాల్గొన్నారు.

పెట్రో ధరలు తగ్గించాలి: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2014లో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు అప్పటి వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ డిమాండ్ చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పెట్రో ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం శివయ్య స్తూపం సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరిగిన పెట్రో ధరలను తగ్గిస్తామని హామీలిచ్చి నేడు విస్మరించారని అన్నారు. వంట గ్యాస్ ధర రూ.1200 చేరిందని ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో రూ.200 తగ్గించినట్లుగా ప్రకటించారన్నారు. లీటరు పెట్రోలు ఆనాడు 60 రూపాయలు ఉంటే ప్రస్తుతం 110 రూపాయలు ఉందని, లీటరు డీజిల్ ఆనాడు 50 రూపాయలు ఉంటే ఇప్పుడు వంద రూపాయలకు పెరిగిందని ఫలితంగా సామాన్యుడు వాడుకొనే నిత్యావసర సరుకులపై విపరీతంగా రేట్లు పెరిగాయని ఆయన విమర్శించారు. ఎన్నికల తర్వాత మళ్లీ ప్రజలపై విపరీతమైన భారాలు మోపటానికి బిజెపి సిద్ధంగా ఉన్నదని విమర్శించారు. తెలుగు రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయించడం కోసం ప్రతిపక్ష నాయకులపై ఈడి, సిబిఐ కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పార్టీ మారిన వారు ఎంతటి అవినీతిపరులైన వారిపై ఎలాంటి కేసులు ఉండవని ఉదాహరణకు అనేక ఈడి, సిబిఐ కేసుల్లో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది సంవత్సరాలుగా బెయిల్‌పై ఉన్నారని, ఇది ఒక రికార్డు అని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా ఆర్థికంగా దివాలా తీయించారని పోలవరం ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కును ప్రైవేటు పెట్టుబడుదారులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అంబానీ ఆదానిలాంటి వారికి అప్పజెప్పాలని చూస్తున్నారని విమర్శించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు కేంద్రం ప్రభుత్వం పార్లమెంట్లోనూ రాజ్య సభలోను ప్రవేశపెట్టే ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, రాష్ట్రాల హక్కులకు వ్యతిరేకంగా అప్రజాస్వామికంగా పెడుతున్న అక్రమ బిల్లులకు సైతం మద్దతు తెలియజేయడం సిగ్గుచేటని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపుతున్న నరేంద్ర మోడీని ఎదిరించ లేకపోవడం బాధాకరమన్నారు. టిడిపి చేసే న్యాయ పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, ఆర్ వందనం, దావీదు, షేక్ మస్తాన్, కే మల్లికార్జున, పొట్లూరి వెంకటేశ్వర్లు యూనిస్ రమణ బల్లిపల్లి పద్మ గోవింద లక్ష్మి కాశమ్మ మహమ్మద్ బి లీలమ్మ వెంకటమ్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు దుర్మార్గం

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ 19వ రోజు నిరాహార దీక్ష కార్యక్రమాల్లో భాగంగా సోమవారం వినుకొండ పట్టణంలోని అరుణాహాలు వద్ద వినుకొండ పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేశారని పలువురు టిడిపి నాయకులు విమర్శించారు. ఈ దీక్ష శిబిరానికి మద్దతుగా సి.పి.ఐ జిల్లా నాయకులు మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నిరసన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వ ర్యంలో వినుకొండలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 20వ రోజుకు చేరుకున్నాయి. సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ అంటే కిల్ అంటూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాష్ట్రంలో 2 లక్షల 13 వేల మందికి శిక్షణ ఇప్పించి 72 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో ఎటువంటి తప్పులు నిరూపించడం చేతగాని వైసిపి ప్రభుత్వానికి రాజకీయ కుట్రలో భాగంగా అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని టిడిపి అధినేతను బేశరత్తుగా విడుదల చేసేంతవరకు టిడిపి శ్రేణులు శాంతియుతంగా పోరాటాలు చేస్తూనే ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పి.వి.సురేష్ బాబు,పత్తి పూర్ణచంద్ర రావు, సౌదగర్ జానీ భాష, గంధం కోటేశ్వరరావు, కొండ్రముట్ల సుభాని,గోల్డ్ కరిముల్లా షేక్ జానీ, వాసిరెడ్డి లింగమూర్తి, బోదాల శ్రీనివాసరావు,ఉలవపూడి రాము, సిద్ద ఫరీదు,పు%శీ%ద్ల నరసింహారావు,తూమాటి కాశి,మన్యం ఆదిలక్ష్మి, పప్పూరి చౌడమ్మ, ముంగమూరి రాధా, బొట్లగుంట్ల లక్ష్మి, అజీజు, పఠాన్ సుభాని, పఠాన్ దస్తగిరి,వల్లూరి మురళి,దుళ్ళ నాగార్జున,చవల సుబ్బులు,పువ్వాడ కృష్ణ,పువ్వాడ నాగేశ్వరరావు, చల్ల శ్రీను,సాంబ, జానీ యూత్,సోమేపల్లి శ్రీను, చిరుమామిళ్ల కోటేశ్వరరావు,అడుసు మళ్ళీ రామారావు,గజవల్లి జానీ,జిమ్ము జానీ,షబ్బీర్,ఇమ్రాన్, షేక్ మస్తాన్, కె.మల్లికార్జునరావు,కె. కాశమ్మ, డి. పద్మ, సిహెచ్. చౌదరయ్య,కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులే నిజమైన హీరోలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పురపాలక, గ్రామీణ ప్రజలు రోగాలు బారిన పడకుండా తమ ప్రాణా లను సైతం లెక్కచేయ కుండా పరిసరాలు పరి శుభ్రం కోసం పాటుపడుతున్న పారిశుధ్య కార్మికులు నిజమైన హీరోలని జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శత్రువులు దేశ సరిహద్దుల్లోకి చొరబడకుండా ఎలాగైతే సైనికులు పహారా కాస్తున్నారో అదేవిధంగా ప్రజలు అనారోగ్య పాలు కాకుండా సేవ చేస్తూ హీరోలుగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులైన పిట్టా నాగేంద్రం, రోశయ్య, బొమ్ము సినమ్మ, మిరియమ్మలను ఆయన ఘనంగా సన్మానించి పండ్లు అందజేశారు. తొలుత రైల్వే స్టేషన్ రోడ్డులో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పారిశుద్ధ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు చింతగుంట్ల వెంకయ్య, పార్టీ నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావు, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వెంకటరామరాజు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని మార్గం ఆచరణీయం

విశాలాంధ్ర-గుంటూరు : మహా త్ముని మార్గం సర్వదా ఆచరణీ యమని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో దేశ జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పీలో: గుంటూరు జిల్లా పరిషత్ కార్యాల యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హేని క్రిస్టినా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ పరిపాలన అధికారులు, సిబ్బంది హాజరై మహాత్మాగాంధీని స్మరించుకుంటూ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సేవలను కూడా గుర్తుచేసుకుంటూ వారి జయంతి సందర్భంగా నివాళులర్పించారు.

కాంగ్రెస్ కార్యాలయంలో: గుంటూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వర రావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, అంబటి రత్తయ్య, గద్దం పాల్ విజయ్ కుమార్, సందీప్, అశోక్, పాలపాటి అనిల్, వెంకట రెడ్డి, సయ్యద్ జాని గోల్డ్, బాబు రావు, మల్లెల మోషే, షేక్ గౌస్, మల్లవరపు చిన్న, ఆళ్ళ దాస్, వాల్మీకి శ్రీనివాస్, షేక్ రఫీ, ఎండీ ఉస్మాన్ పాషా, బోడపాటి శ్రీను, మురళి, టోపి జాని, గౌసియ, సుధీర్ బాబు, రాము, వసంత కుమార్, అబిద్, శ్యామ్, శ్రీను, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ కార్యాలయంలో: ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గుంటూరు కంకరగుంటలోని ఎస్టీయూ కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్టీయూ జిల్లా కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి ప్రసంగించారు. ఎస్టీయూ గుంటూరు ప్రాంతీయ కార్యదర్శి కె.అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎంపీ సుబ్బారావు, డీఏ జోసఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాసరావు, కేవీ రమణ, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జమీల్ అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో: నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వింగ్ నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రికి ఘనంగా నివాళులర్పించారు. పేరేచర్లలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమీల్ అహ్మద్ బేగ్ ప్రసంగించారు.

పెదనందిపాడులో: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగన్యుడు మహాత్మాగాంధీ అని ఎస్టీయూ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. భారత జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి సందర్భంగా పెదనందిపాడు శాఖా గ్రంధాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు, కె.మంజుల, వెంకటేశ్వర్లు, వంశీ, భార్గవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సోమవారం వాడవాడలా జరిగింది. తాడికొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తాడికొండలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఇండియా స్కౌట్స్ అండ్ గిల్స్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం చేశారు. పలుచోట్ల మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, ఎంపీడీవో అత్తోట దీప్తి, బుసెట్టి వెంకటేశ్వరరావు, చింతల భాస్కరరావు, కందుల గోపాలరావు, దమ్మాటి రమేష్, లాం సర్పంచ్ షేక్ అబిధా పాల్గొన్నారు.

స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాత్మ గాంధీజీ 154వ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని రైల్వే ఫస్ట్ గేట్ వద్ద ఏ.పీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో చదువుకునే బాలికలకు గతంలో పాఠశాలకు సందర్శించిన సమయంలో ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఎస్.ఇ.సి విద్యాసంస్థల, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ ఆధ్వర్యంలో డా.గోపిరెడ్డి చేతుల మీదగా బాలికలకు స్పోర్ట్స్ డ్రెస్(దుస్తులు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాలకు సహకరించిన దాతలు, వార్డు ఇన్చార్జిలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు దీక్షకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-రెంటచింతల: చంద్రబాబు దీక్షకు మద్దతుగా సోమవారం రాత్రి మండల పరిధిలోని మిట్టగుడిపాడు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ జరిపారు. ర్యాలీలో ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎంజీ పాఠశాలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్వచ్ఛంద సేవా సంస్థ ఏఎంజీకి చెందిన పాఠశాలకు స్వచ్ఛ సర్వేక్షన్ బెస్ట్ అవార్డును పురపాలక సంఘం వారు అందజేశారు. చిలకలూరిపేట పురపాలక సంఘం స్వచ్ఛత లీగ్ 2.0 భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఈ అవార్డు ను అందజేశారు. ఏఎంజి పాఠశాల ప్రాంగణంలో పాటిస్తున్న స్వచ్ఛతను మున్సిపాలిటీ వారు గుర్తించారు. ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి తరపున సంస్థ సీ ఏవో బి మాసిల మణిని మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ అవార్డు అందించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు కృపాదానం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: దేశవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛకు తీవ్ర ముప్పు ఏర్పడిందని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని చిలకలూరిపేట ప్రెస్ క్లబ్(ఏపీయూడబ్ల్యూజే) సభ్యులు నినదించారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఐజేయూ, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహం వద్ద వినతి పత్రం ఉంచారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు, సభ్యులు మాట్లాడుతూ.. జర్నలిస్టులపై నానాటికి భౌతిక దాడులు,అక్రమకేసులు,పెరిగిపోతున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులపై వేధింపులకు పాల్పడుతున్నాయని విమర్శించారు. చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే గౌరవ అధ్యక్షులు నార్నె బాబ్జి రావు, అధ్యక్షులు అన్నలదాసు గిరి, కార్యదర్శి అబ్దుల్ సత్తార్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి గాలికొదిలేసిన జగన్

విశాలాంధ్ర-అమరావతి: రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బలాయించి ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడలేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనతి కాలంలోనే కటకటాల పందిరిలో నివాసానికి సిద్ధమౌతాడని పెద్దకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్, సిపిఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అమరావతిలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. టీడీపీ నాయకులు వెన్న సాంబశివరెడ్డి సి.పి.ఐ. మండల కార్యాదర్శి కారంపూడి చెన్నకేశవరావు, నాయకులు నండూరి జొజి, కనెదార వసంతరావు బి వెంకటేశ్వర్లు, షేక్ జానీ, అల్లాబక్షు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమణకు పాల్పడితే...

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో ఎవరైనా ఇళ్ల స్థలాల పేరుతో భూ అక్రమణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ ఫణీంద్ర హెచ్చరించారు. నిడుముక్కల గ్రామానికి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు గ్రామ సర్వే నెంబర్ 259లో 60 సెంట్లు భూమిని చదును చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా భూమి చదును చేయటంతో విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి చేరింది. గత రెండు రోజుల క్రితం భూ ఆక్రమణకు పాల్పడవద్దంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అయినా బోర్డును కూలదోశారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారి వీరేశలింగం ఆర్ఐ వంశీకృష్ణ వీఆర్వో మాల్యాద్రి సోమవారం ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

వాడవాడలా గాంధీజీ జయంతి

విశాలాంధ్ర-వినుకొండ: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వినుకొండ సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో గాంధీ విగ్రహాలకు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య కోసం పోరాడిన వ్యక్తులలో కీలక పాత్ర పోషించిన మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో: జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా సోమవారం వినుకొండ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎండిఓ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.వి మాట్లాడుతూ అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చునని, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మా గాంధీ నిరూపించాని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సౌదాగర్ జని బాషా, పువ్వాడ కృష్ణ, పీవీ సురేష్ బాబు, గట్టుపల్లి శ్రీనివాసరావు, పువ్వాడ నాగేశ్వర రావు, దుళ్ల నాగార్జున,డబ్బాలు సుభని,గోల్డ్ కరిముల్ల,నర్రా కిషోర్,కౌన్సిలర్ గంధం కోటేస్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: మహాత్మా గాంధీజీ 154 జయంతి, స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వారి విగ్రహానికి వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ కె నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌కె నాయుడు మాట్లాడుతూ గాంధీజీ బ్రిటీష్ వారి నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయుకులలో అగ్రగణ్యుడు. సత్యం, అహింస, గాంధీ నమ్మే సిద్ధాంత అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మునగపాటి ప్రసాద్, మౌలాలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతమ్స్ స్కూల్ అధ్వర్యంలో: గాంధీ జయంతి వేడుకలు స్థానిక వెన్నపూస కాలనీలోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం క్యాంపస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్ 2 యావత్తు భారత జాతికి ఓ పండుగ రోజు ఎందుకంటే మహాత్ముని జన్మదినం. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగా నేడు దేశ వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు అని విద్యార్థులకు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ముటుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 152వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపిపి.యేచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహోన్నత నేత మహాత్మా గాంధీ అని, ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొంది నాసరయ్య, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య, తోటకూర నాగేశ్వరరావు, ఎపీఓ. వెంకటేశ్వర్లు, పులిమెల ప్రసాద్, సెక్రటరీ. వై.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో అన్ని గ్రామ సచివాలయాలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన జయంతి వేడుకలలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న తహసీల్దార్ జి.అంకారావు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బొడ్డురాయి సెంటర్‌లో, బీసీ కాలనీలో గల మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన గాంధీ జయంతి వేడుకలలో ఆర్యవైశ్య సంఘం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బాల వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ మాదిరాజు చంద్రశేఖర్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, వైసీపీ యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు పడాల శివారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు గొడవర్తి వెంకటేశ్వర్లు, పసుమర్తి ఆదినారాయణ, పాదర్తి రామకోటేశ్వరరావు, కాకుమాను ఆంజనేయులు, గ్రామ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-దుర్గి : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని సర్పంచ్ గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద 2024-2025 ఆర్థిక సంవత్సరం పనులు గుర్తింపు ప్రణాళిక ప్రక్రియ చేపట్టారు. జగనన్న ఆరోగ్య సురక్ష, వర్మీ కంపోస్టు గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీటీసీ అరిగెల గోవిందమ్మ, వార్డు సభ్యులు, మండల కో-ఆర్డినేటర్ బెంజిమెన్, సెక్రటరీ టి.శివకుమార్, ఉపాధి హామీ, పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ కోర్టులో

O.S. No. 252 / 2012

బిట్వీన్ :
కంచర్ల రామాంజనేయులు ...వాది.
&
పద్దెంగుంట దుర్గాభవాని మరియు ఒక్కరు ..ప్రతివాదులు
టు,
టు:
పద్దెంగుంట దుర్గాభవాని.భర్త(లేటు) చలపతి బాబు, రాజుగారి బిల్డింగ్, ఇండియన్ గ్యాస్ కంపెని ఎదురు, మందాడి రోడ్డు, మాచర్ల, పల్నాడు జిల్లా, మాచర్ల జె.సి.జె.
పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది గార్కి శ్రీయుత కోర్టు ద్వారా మరియు రిజిస్టరు పోస్ట్ ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ తీసుకొనని కారణముచే శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నంబరు దావాలోని 1వ ప్రతివాది ది.05-10-2023 ఉ॥గం॥10:30ని॥లకు స్వయంగా గాని మీతరపు న్యాయవాది తరుపుగాని పై కోర్టునందు హాజరు కావలెనని ఈ పత్రికా ప్రకటన ద్వారా 1వ ప్రతివాదికి తెలియజేయడమైనది. మీరు రాని పక్షమున శ్రీ కోర్టువారు మీపరోక్షముగా నిర్ణయము తీసుకోగలరని ఇందుమూలముగా 1వ ప్రతివాదికి తెలియజేయడమైనది.
(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 05-10-2023.

బత్తుల రమేష్,
అజెయ్ బాబు అనముసమూడి
న్యాయవాదులు, 9866408593, 9440863275
వినుకొండ, పల్నాడుజిల్లా.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.206 / 2017లో ఐ.ఎ.178/2023
(సెక్షన్-5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం)
ఐ. ఏ 179/2023 (అబేట్మెంట్ సెట్సైట్) (ఆర్డర్ 22 రు 9(2) సి.పి.సి.ప్రకారం ఐ.ఎ.180/2023
(వారసు పిటీషను), (ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి. ప్రకారం)
బిట్వీన్ :
1)బొల్లా శేషయ్య (లేటు),2)బొల్లా వరలక్ష్మి, 3)బొల్లా శివరామకృష్ణ .... పిటీషనర్లు / వాదులు
&
గుడే శేషారత్నం మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
టు,
5వ రెస్పాండెంట్ : కొమ్మినేని శ్రీదేవి పురఫ్ అంజలి, భర్త.వీరయ్య చౌదరి(లేటు గుడే సాంబశివరావుగారి కుమార్తె),గృహిణి, మాచవరం గ్రామం & మండలం, పల్నాడు జిల్లా.
పైవారికి ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో వాదులు/పిటీషనర్లు, ప్రతివాదులు/ రెస్పాండెంట్లు వగైరాలపై పైకోర్టులో డిక్లరేషన్ మరియు పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా చేయగా, దావా పెండింగులో ఉండగా, 3వ ప్రతివాది గుడే సాంబశివరావు చనిపోయినందున వారసులుగా దావాలో మిమ్ము 5వ ప్రతివాదిగా చేర్చమని కోరుచూ, పై. ఐ.ఎ.178/2023, 179/2023, 180/2023 నెంబర్ల పిటీషన్లు దాఖలు చేయగా, పిటీషన్లలో మీ నోటీసు నిమిత్తం ది.09-10-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజున ఉ॥గం.10.30ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, పై కోర్టువారి ఎదుట హాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షముందు పిటీషన్లపై తీర్మానము జరుగునని మరియు మిమ్ము దావాలో 5వ ప్రతివాదిగా చేర్చబడుదురని తెలుసుకొనగలరు.
వాయిదా తేది:09-10-2023, (కోర్టువారి అనుమతితో)

సం/- డి. బాపయ్య చౌదరి, పిటీషనర్లు వారుల తరుపు అడ్వకేటు

కాపు సంక్షేమ సేన జిల్లా కన్వీనర్‌గా రామారావు

విశాలాంధ్ర - చీరాల : కాపు సంక్షేమ సేన ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం ప్రకారం కాపు సంక్షేమ సేన జిల్లా కన్వీనర్‌గా చీరాలకి చెందిన అడ్వకేట్ కనపర్తి రామారావును నియమించారు. ఈ మేరకు మూడు జిల్లాల ప్రాంతీయ కో ఆర్డినేటర్ రాయని రమేష్ బాబు,ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు తరణి గోపాలకృష్ణల నుంచి సోమవారం ఉత్తర్వులు అందుకున్నట్లు రామారావు తెలిపారు. ఆయన ఎంపికపట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

విశాలాంధ్ర - వేటపాలెం : ఇసుక అక్రమ రవాణాపై అధికారులు ఎన్ని కఠిన చర్యలు చేపట్టినా ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వేటపాలెం 216 జాతీయ రహదారిపై సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను వేటపాలెం ఎస్. ఐ.జి సురేష్ పట్టుకొని ట్రాక్టర్లతో పాటు ముగ్గురు డ్రైవర్లను అదుపులోనికి తీసుకోని కేసు నమోదు చేశారు.సముద్రపు తీరప్రాంతాలలో,ప్రభుత్వ ఎసైండ్ భూములలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు.రాజకీయ నాయకులు,అధికారుల అండదండలతోనే జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా మాఫియాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అన్నదానానికి బియ్యం వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎస్.ఆర్. అండ్ పీ.ఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్, రోటరీక్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో 154వ గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రతి ఆదివారం పేదలకు అన్నదానం చేస్తున్న పాపరాజుతోటలోని రామకోటి స్తంభం అసోసియేషన్‌కి 25 కిలోల బియ్యం, చీరాల శివాలయంలో ప్రతి సోమవారం అన్నదానం చేస్తున్న సభ్యులకు 25 కిలోల బియ్యం అందచేశారు.ఈ కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు,పోలుదాసు రామకృష్ణ, దేగల తిరుపతిరావు, చారుగుళ్ళ ప్రసాద్, యం.యస్, శీరాం రమేష్, చింతా రమేష్, పూర్ణచంద్రరావు, మామిడాల శ్రీనివాసరావు, జి.వై.ప్రసాద్, బి.హేమంత్ కుమార్, దరియా సాహెబ్, వాకింగ్ అసోసియేషన్, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యద్దనపూడి, పూనూరు, యనమదల, గన్నవరం తదితర గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూనూరులో గ్రామంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు,యనమదలలో నవతరం పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గాంధీ అడుగు జాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నున్న రామచంద్రయ్య, పోలిశెట్టి శ్రీను,గుర్రం హనుమంతరావు,కాకరపర్తి వెంకట కోటయ్య, కొనగండ్ల నాగమల్లేశ్వరరావు, గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, నల్లమల తిరుపతిరావు, చెరుకూరి సుబ్బారావు, కొత్త మాస్ నాగేశ్వరరావు, సిద్ధి ఆత్మలింగాచారి, కోట రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహమే ఆయుధం

విశాలాంధ్ర - బల్లికురవ : సత్యాగ్రహమే ఆయుధంగా చేసుకొని దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా రైతు అధ్యక్షుడు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ చింతల పేరయ్య అన్నారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకుని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేరయ్య మాట్లాడుతూ ఎన్ని తరాలు మారినా గాంధీ చేసిన త్యాగం వెలకట్టలేనిదన్నారు.శాంతి,సత్యం,అహింస,సత్యాగ్రహ అనే ఆయుధాలతో తెల్లవాడిని భారతదేశం నుంచి తరిమికొట్టారన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజస్ఫూర్తితో యువత యువకులు రాజకీయ నాయకులు ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి,దివ్య రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలు కన్న సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర - బాపట్ల : గాంధీజీ కలలుకన్న సమాజం నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి. హెచ్ శ్రీధర్ తెలిపారు. మహాత్మా బాపూజీ గాంధీ జయంతి,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమం సోమవారం స్థానిక స్పందన సమావేశం మందిరంలో జరిగింది.కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన గాంధీజీ,లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఆయన పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస మార్గాన్ని గాంధీజీ ఎంచుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టారని తెలిపారు.గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అందులో భాగంగానే సచివాలయాల ద్వారా పరిపాలన వ్యవస్థను ప్రజల వద్దకు తెచ్చిందన్నారు. గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరు అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు.ఆయన ఆశయాలు అనుసరణీయమని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో గోపికృష్ణ ,పర్యవేక్షకులు సితారత్నం,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానసిక స్థిరత్వానికి కరాటే దోహదం

విశాలాంధ్ర - బాపట్ల : మానసిక స్థిరత్వానికి కరాటే ఎంతో దోహదపడుతుందని కరాటే మాస్టర్ ఎం.భవన్నారాయణ అన్నారు.స్థానిక కొత్రా వారి వీధి కృష్ణ మందిరం ఆవరణంలో విద్యార్థుల సోమవారం జరిగిన అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ ఎం.భవన్నారాయణ మాట్లాడుతూ ప్రాచీన భారత యుద్ధ కళ కరాటే మానసిక స్థిరత్వానికి బీటలు వేస్తుందని యువతరానికి ఏకాగ్రత,విద్య వికాసానికి తోడ్పడుతుందని,మానసిక పరిపూర్ణ సాధనకు కరాటే అత్యుత్తమ విద్య అన్నారు.విజయవాడలో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా ఇన్విటేషనల్ ఓపెన్ కరాటేఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కరాటే విభాగంలో 8 నుండి 11 సంవత్సరాల విభాగంలో సిహెచ్. మిథిల్ (బాలురు) జి.లోహిత (బాలికలు) బంగారు పతకాలను సాగించగా,పి.భరత్, సిహెచ్.ఈక్షిత వెండి పథకాలను, పూర్విక, ఐ.మేఘన, సుశాంత్, పవన్ కాంస్య పథకాలను సాధించారు.

సేవ్ జర్నలిజం అంటూ నినదించిన పాత్రికేయులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పాత్రికేయుల సమస్యలు పరిష్కారంతో పాటు పాత్రికేయులపై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను,అక్రమ కేసులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు పిలుపునిచ్చారు.ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని తహశీల్దారు కార్యాలయ ముందు ఉన్న గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్లుజే జిల్లా అధ్యక్షులు చెన్నుపాటి రాంబాబు మాట్లాడుతూ జర్నలిజాన్ని కాపాడాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు రక్షణ చట్టం చేయాలన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ వర్ధిల్లాలని, గుర్తింపు కలిగిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. కరోనాతో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం జీవో అమలు చేయకుండా దాని కంటే మెరుగైన సహాయం చేద్దామని చెప్పిన ప్రభుత్వ పెద్దల హామీ అమలు చేయాలన్నారు.అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఉప్పాల శ్రీనివాసరావు, ఏపీయూడబ్లుజే జిల్లా కార్యదర్శి మేధా శ్రీనివాసరావు, ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఘట్టమనేని సురేష్,ఆంధ్రజ్యోతి బ్యూరో నవీన్, ఇంచార్జీ బొద్దుకూరి ధనరాజ్, విశాలాంధ్ర బ్యూరో కాగిత ప్రశాంత రాజు, ప్రజాశక్తి ఇంచార్జీ సుభాని,హెచ్ఎంటీవీ బత్తుల సురేష్,చంటి గణేష్ శ్రీకాంత్,నయమల్లా,గోపి,రాజు తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని చంద్రుడితో...మడమ తిప్పే జగన్‌కు పోలికా?

విశాలాంధ్ర - రేపల్లె : భావితరాల భవిష్యత్తు ఆశయంగా నిరంతరం శ్రమించిన మచ్చలేని చంద్రబాబు నాయుడుతో, మడమ తిప్పిన జగన్ మోహన్ రెడ్డికి పోలికేంటని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ మండిపడ్డారు. చంద్ర బాబు అక్రమ అరెస్టుతో పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే దీక్షలు 19వ రోజుకు చేరాయి. గాంధీజీ 154వ జయంతి సందర్భంగా సత్యమేవా జయతే పేరుతో సోమవారం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాల పునా దులపై వైసీపీ పార్టీని స్థాపించి, 2019 ఎన్నికల్లో అడ్డగోలుగా ప్రజలను మోసం చేసి జగన్ అధికారంలోకి వచ్చారని ఆరోపించారు.ముఖ్యమంత్రి కాకముందు తన తండ్రి పాలనను అడ్డం పెట్టుకుని రూ.45 వేల కోట్ల స్కాంకు పాల్పడిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. 38 కేసుల్లో ముద్దాయి,11 సిబిఐ,7 ఈడీ కేసుల్లో ఇరుక్కుని 16 నెలలు జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్తుడన్నారు.కూల్చివేతలతో పాలన ప్రారంభించి జగన్‌మోహన్ రెడ్డి, అభివృద్ధిని చెయ్యలేక ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూ పైచాచిక ఆనందం పొందుతున్న సైకో ముఖ్యమంత్రి జగన్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితం 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసిన బాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఇరికించటం దుర్మార్గమన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ప్రజల్లో వస్తున్న ఆదరణను తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి జాబు సంస్థ సీఐడీతో చంద్రబాబుపై రాజకీయంగా కక్ష కట్టి ఏ నేరం చెయ్యక పోయినా జైలుకు పంపారని దుయ్యబట్టారు. ఆయుధాలు పట్టం అహింసాయుత పద్ధతుల్లో ప్రభుత్వంతో పోరాడతామన్నారు.అనంతరం సేవ్ ఏపీ, బై బై వైసీపీ, బాబుతోనే భావిషత్ గ్యారెంటీ,సైకో పోవాలి సైకిల్ రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ టీడీపీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై వినతిపత్రం అందజేశారు.టీడీపీ నాయకులు అనగాని శివ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు జీపీ రామారావు, లీగల్ సెల్ నాయకులు వై.ధర్మ తేజ, వెనిగళ్ళ సుబ్రమణ్యం, నాగమల్లేశ్వర రావు టి.మల్లిఖార్జున్ రావు పాల్గొన్నారు.

ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్ని కుట్రలు పన్నినా అక్రమ కేసులు ఎన్ని పెట్టిన అంతిమంగా న్యాయమే గెలుస్తుందని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. జగన్ సర్కార్ తప్పుడు కేసులు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ,నారా లోకేష్ బాబు ఢిల్లీలో,నారా భువనేశ్వరి రాజమండ్రిలో చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు మద్దతుగా స్థానిక పార్టీ కార్యాలయంలో యాదవ సామాజికవర్గం ఆధ్వర్యంలో జరిగే సత్యమేవ జయతే దీక్షలో బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులార్పించారు. గోమాతకు పూజ చేసి అనంతరం శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు.వేగేశన యాదవ సామాజిక వర్గం ఏర్పాటు చేసిన కంబలి వేసుకొని ఆయన గొర్రె పిల్లను ఎత్తుకొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కొనలేకే,ప్రజలలో వస్తున్న ఆదరణ చూడలేక వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయించారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇలాంటివి ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మా నాయకుడు ఆదరుడు బెదరుడు, భయపడడన్నారన్నారు.వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదే శ్‌గా మార్చాడని,రాష్ట్ర అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని త్వరలోనే చంద్రబాబు నాయుడు విడుదలై మంచి పాలన సాగిస్తారన్నారు.రాబోయే ఎన్నికల్లో ఈ అరాచక పాలనను ప్రజలందరూ బంగాళాఖాతంలో కలుపుతారన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సామాజికవర్గం నాయకులు,మహిళలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ జయంతి

విశాలాంధ్ర-పర్చూరు: మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ సేవలను పలువురు కొనయాడారు. కార్యక్రమంలో మామిడిపాక హరిప్రసాద్, శ్రీరాం వెంకటసుబ్బారావు, కోటా శ్రీనివాసరావు, దేవతోటి సుందరరావు, కృష్ణంశెట్టి బసవరాజు, బాపనపల్లి భాస్కరరావు, యద్దనపూడి హరిప్రసాద్, దండా రామాంజనేయులు, షేక్ మీర్సా, గోవిందరాజులు, బోగాది రవిచంద్, భావన్నారాయణ, బాలాజీ, కిరణ్‌కుమార్ ఉన్నారు.

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మహాత్మా గాంధీ,మాజీ ప్రధానమంత్రి లాల్‌బహద్దూర్ శాస్త్రిల జయంతి వేడుకలు చీరాలలో ఘనంగా నిర్వహించారు.చీరాల తహశీల్దార్ కార్యాలయంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, డీ.టీలు సురేష్ బాబు,దేవతోటి అర్జున్, వి.ఆర్.ఓలు కళ్యాణ్,వీరాస్వామి,కృష్ణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఆధ్వర్యంలో : స్థానిక నల్ల గాంధీ సెంటర్ వద్దనున్న మహాత్మా గాంధీ విగ్రహానికి చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోతుల సునీత ఆధ్వర్యంలో : ఎంఎల్సి పోతుల సునీత ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జీవితం అందరికీ ఆదర్శంమన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలు కొనసాగిస్తాం..

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గాంధీజి సమ సమాజ స్థాపన ఆశయాలను కొనసాగించటమే సమాజవాది పార్టీ ధ్యేయమని సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు అన్నారు. మహాత్మా గాంధీ 154వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి 119 జయంతుల సందర్భంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో,గాంధేయ వాదులు, మేధావులు బీసీ సంఘాలు, అల్పసంఖ్యాక వర్గాల వారి సమన్వయంతో వారి విగ్రహములకు పూలమాలలు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీజీ మహాత్ముని ఆశయమైన సమసమాజ స్థాపన, ప్రజలందరి కనీస అవసరాలు తీర్చుకొనుటకు అవసరమైన ఆర్థిక స్తోమత కలిగే విధంగా ప్రభుత్వాలు ఉండాలన్నారు.లాల్ బహుదూర్ శాస్త్రి తన నినాదం జై కిసాన్ జై జవాన్ ద్వారా దేశాన్ని రక్షించే సైనికుడు ప్రజలందరికీ అన్నం పెట్టే రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందినట్లు నినదించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ కరీం,ఎ.భాస్కర్ గౌడ్, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్,జిల్లా బీసీ సంక్షేమసంఘ గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య గౌడ్ ,మోర్ల చిన వెంకటేశ్వరరావు,గండికోట వెంకటరావు, బీసీ నాయకులు పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, కే.శరత్,రాము,జిల్లపోగు నాగరాజు,దర్శి భాస్కరరావు, సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు గండూరి బ్రహ్మం, శ్రీహరిరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-అద్దంకి; పర్యవరణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణాన్ని ఎంత పరిరక్షిస్తామో అంత ఆరోగ్యవంతులుగా ప్రతి ఒక్కరూ ఉంటారని అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మసాల బుజ్జప్ప అన్నారు.స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో బాగంగా దేశవ్యాప్తంగా పట్టణ, గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంకోసం ఎక్ దిన్ ఏక్ గంట కార్యక్రమంలో బాగంగా ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు అద్దంకి సోమవారం అద్దంకి మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్యంపై పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ,కమీషనర్ శ్రీనివాసులు, అంగన్‌వాడి, మెప్మా,సచివాలయ సిబ్బంది,వార్డు వాలంటీర్లు,కార్మికులు పాల్గొన్నారు

గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ మహేష్ తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, అహింసావాది జాతిపిత మహాత్మా గాంధీ అహింసనే ఆయుధంగా చేసుకొని బ్రిటిష్ వారిని ఎదిరించి,భారతదేశనికి స్వాతంత్ర్యంను అందించారన్నారు. ప్రపంచం చరిత్రలో గొప్ప వ్యక్తిగా జాతిపితగా నిలిచారన్నారు.ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమం లాంటి అనేక రకాలైన ఉద్యమాలలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని రగిలించారన్నారు.స్వాతంత్ర పోరాటంలో ఆయన చూపిన మార్గం,సేవలు,ఆశయాలను మనమందరం స్మరించుకోవాలన్నారు.అలాంటి మహానుభావుడి ఆలోచనలు, సంస్కరణలు మన అందరికి ఎప్పటికీ ఆదర్శప్రాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్,ఎస్.బి సీఐ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధరావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన

విశాలాంధ్ర-అద్దంకి ; ముఖ్యమంత్రి వైఎస్,జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని విస్మరించి ఓనియంతలా వ్యవహరిస్తున్నారని 2024లో వైసీపీకి చరమగీతం పాడాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో అద్దంకిలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు సోమవారానికి 20వ రోజుకు చేరాయి. చంద్రబాబు సోమవారం రాజమండ్రి జైలులో చేస్తున్న దీక్షకు మద్దతుగా,సంఘీభావం తెలుపుతూ అద్దంకి పట్టణంలో జరుగుతున్న దీక్షా శిభిరంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా జాతిపతి మహాత్మాగాంధి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.కళాకారులు కాలికి గజ్జకట్టి చంద్రబాబు అక్రమ నిర్బంధం,ప్రజావ్యతిరేక విధానాలపై పాటల రూపంలో గళమెత్తారు.

బావపూరి భవన్నమ్‌లో మిడ్‌నైట్ ఫైట్

టిఫిన్ కోసం వచ్చిన వారిపై విచక్షణంగా యజమాని దాడి

వీడియోలు వైరల్

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని బావపూరి భవన్నమ్ హోటల్‌లో ఆదివారం మిడ్‌నైట్ ఫైట్ హాట్ టాఫిక్ మారింది. టిఫెన్ చేసేందుకు హోటలకు వచ్చిన ఇరువురు పర్యాటకులపై హోటల్ యజమాని దొంతిబోయిన బ్రహ్మారెడ్డి 20 మంది తన అనుచరులతో కలిసి అత్యంత విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. ఇరువురు ప్రాణాలు కాపాడుకునేందుకు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి వైరల్‌గా మారాయి. నచ్చ చెప్పి పంపిచాల్సిన హోటల్ యజమాని బ్రహ్మారెడ్డి స్వయంగా ఇరువురిపై పిడు గుద్దులు గుద్దటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అర్ధరాత్రి 11:30 గంటలకు హోటల్ ఎందుకు తెరచి ఉంచారు.. వచ్చిన వారిపై దాడి చేయాల్సిన అవసరం ఏముంది..ఎదైన తప్పుగా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వోచ్చు కదా అప్పటికప్పుడు 20 మందిని తీసుకుని వచ్చి దారుణంగా మానవత్వం మరిచి దాడి చేయటం ఏమిటనీ ప్రశ్నలు లెవనెత్తుతున్నారు. బాపట్ల చీరాల ప్రధాన రోడ్‌లో ఉన్న హోటల్ అర్ధరాత్రి వరకు తెరచి ఉండటానికి గల కారణాలు ఏమిటనీ ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. బాపట్ల ప్రాంతంలో గత కొంతకాలంగా అర్ధరాత్రులు యువకులు దాడులకు పాల్పడటం,బ్యాచ్‌లుగా తిరగటం పరిపాటిగా మారింది. పోలీసులు అల్లరిమూకలపై చర్యలు తీసుకోకపోతే రానున్న కాలంలో పట్టణంలో అలజడులు చూసే ప్రమాదం లేకపోలేదు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

'ప్రతి తెలుగోడి హృదయంలో చంద్రబాబు ఉన్నారు'

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజా క్షేత్రంలో నిరంతరం పోరాటం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కనీస నిబంధనలు పాటించకుండా నాలుగు గోడల మధ్య మాత్రమే బంధించారని, ప్రతి తెలుగోడి హృదయంలో ఉన్న చంద్రబాబును ఏ విధంగా బంధించగలరని పొన్నూరు మాజీ మునిసిపల్ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా దేశాయిపేట పంచాయతీ నూలుమిల్లు సెంటర్లో నిరాహార దీక్షకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సజ్జా హేమలత మాట్లాడుతూ కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణ శ్రీనివాసరావు,బండారు నాగేశ్వరరావు,బూత్ కన్వీనర్ పృధ్వి,వెంకట సుబ్బారావు, సజ్జా వెంకటేశ్వరరావు,మోహన్ గౌడ్,పింగళి భరత్,ఓలుకుల అయ్యప్ప,కారంపూడి పద్మిని, చెన్నం శెట్టి దుర్గా ప్రసాద్,వసుపులేటి సాయికుమార్,చీరాల జనసేన యూత్ లీడర్ పింజల సంతోష్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ గుత్తి సదాశివరావు,జిల్లా చైనేత విభాగ ప్రధాన కార్యదర్శి కర్ణ కిరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే దీక్ష విజయవంతం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నియోజకవర్గ తెదేపా ఇం ఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యమేవ జయతే నిరసన దీక్ష విజయవంతం జరిగింది. తెదేపా కార్యాలయం వద్ద నిర్వహించిన రిలే నిరాహారదీక్షలో 20వ రోజు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, తెదేపా నాయ కులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక హక్కులు హరిస్తూ వైకాపా ప్రభుత్వ పరిపాలన కొనసాగుతున్నదన్నారు. తమ అధినేత అరెస్టుకు నిరసనగా ఢిల్లీలో నారా లోకేష్,రాజమండ్రిలో భువనేశ్వరి,రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా శ్రేణులు నిరసన దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వర రావు, జనసేన తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు సంఘీభావం తెలిపారు.

శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ సంస్థ ద్వారా శుద్ధజల ప్లాంట్‌ల ఏర్పాటు అభినందనీయమని రోటరీ పూర్వపు గవర్నర్ అన్నే రత్నప్రభా కర్ ప్రశంసించారు. మండలంలోని నాగులపాలెం వాటర్ ప్లాంట్‌ను, కారంచేడు మండలంలోని ఆదిపూడి ప్లాంట్ వద్ద సంపు, ఫిల్టర్ బెడ్‌లను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రోటరీ సేవలు ద్వారా గ్రామాలలో త్రాగునీటికి, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కోటా శ్రీనివాసరావు, తేళ్ళ రమేష్‌చంద్ర, పాబోలు ఉదయభాస్కర్, రావి సత్యనారాయణ, గడ్డిపాటి శ్రీనివాసరావు, కొల్లా నరేంద్రకుమార్, పాబోలు వెంకన్న, తోకల కృష్ణమోహన్, కాసా అశోక్‌కుమార్, ఏవీ కృష్ణ, కొల్లా కొండలరాయుడు, దండా శ్రీనివాసరావు ఉన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర - బాపట్ల : గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గడియార సంభం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న సమాజం, అహింసా మార్గాన్ని గాంధీజీ ఎంచుకొని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, బక్క రోశయ్య, ఎస్వీఆర్ కుమార్, శీలం సాగర్, నక్కల రాంబాబు, ముత్తయ్య, దండే రేణుక, గడ్డం ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పద్మాలంకమ్మ అమ్మవారి దేవస్థానము

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం, ఇంకొల్లు గ్రామములో వేంచేసియున్న శ్రీ పద్మాలంకమ్మ అమ్మవారి దేవస్థానము యొక్క ఈ క్రింది పనులకు గాను 5వ తరగతి రిజిష్టరు సివిల్ కాంట్రాక్టుల నుండి సీలు వేసిన టెండర్లను కోరుబడుచున్నవి. సదరు పనికిగాను ది:03.10.2023వ ఉదయం గం॥10-00ల నుండి ది:15.10.2023 సాయంత్రం గం॥5-00ల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ది:16.10.2023 ఉదయం గం॥10-00ల నుండి సాయంత్రం గం॥5-00ల వరకు టెండర్లు ఇవ్వబడును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్‌గా గానీ నగదు చెల్లించి రశీదు జతపర్చవలెను. సీలు కవర్లు ది:17.10.2023వ ఉదయం గం॥10-00ల వరకు సదరు కార్యాలయం నందు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం॥4-00ల వరకు కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం నందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవదాయశాఖ వారిచే టెండర్లు తెరవబడును.

వ.నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు / ఖరీదు	పని పూర్తి చేయు కాలము
01	ప్రహరీ పై కాలహార నిర్మాణము	2,50,000/-	2,500/-	రూ.500/-	రెండు నెలలు
02	దేవస్థానములో అభివృద్ధి పనులు	1,70,000/-	1,700/-	రూ.500/-	రెండు నెలలు

ఏ కారణం చేతనైన కారణము తెల్పకుండా టెండర్లు తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి కలదు.

సనిమెళ్ళ కోటిరెడ్డి
కార్యనిర్వహణాధికారి

శ్రీ వలేటి కృష్ణయ్య హైస్కూల్

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం, గంగవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ వలేటి కృష్ణయ్య హైస్కూల్ యొక్క ఈ క్రింది పనులకు గాను 5వ తరగతి రిజిష్టరు సివిల్ కాంట్రాక్టుల నుండి సీలు వేసిన టెండర్లను కోరుబడుచున్నవి. సదరు పనికిగాను ది:03.10.2023వ ఉదయం గం॥10-00ల నుండి ది:15.10.2023 సాయంత్రం గం॥5-00ల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ది:16.10.2023 ఉదయం గం॥10-00ల నుండి సాయంత్రం గం॥5-00ల వరకు టెండర్లు ఇవ్వబడును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్‌గా గానీ నగదు చెల్లించి రశీదు జతపర్చవలెను. సీలు కవర్లు ది:17.10.2023వ ఉదయం గం॥10-00ల వరకు సదరు కార్యాలయం నందు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం॥4-00ల వరకు కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం నందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవదాయశాఖ వారిచే టెండర్లు తెరవబడును.

వ.నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు / ఖరీదు	పని పూర్తి చేయు కాలము
01	ఆట స్థలము ఉత్తర మరియు పడమర వైపు ఫెన్సింగ్	2,00,000/-	2,000/-	రూ.500/-	రెండు నెలలు

ఏ కారణం చేతనైన కారణము తెల్పకుండా టెండర్లు తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి కలదు.

సనిమెళ్ళ కోటిరెడ్డి
కార్యనిర్వహణాధికారి

శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం, పావులూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము యొక్క ఈ క్రింది పనులకు గాను 5వ తరగతి రిజిష్టరు సివిల్ కాంట్రాక్టుల నుండి సీలు వేసిన టెండర్లను కోరుబడుచున్నవి. సదరు పనికిగాను ది:03.10.2023వ ఉదయం గం॥10-00ల నుండి ది:15.10.2023 సాయంత్రం గం॥5-00ల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ది:16.10.2023 ఉదయం గం॥10-00ల నుండి సాయంత్రం గం॥5-00ల వరకు టెండర్లు ఇవ్వబడును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్‌గా గానీ నగదు చెల్లించి రశీదు జతపర్చవలెను. సీలు కవర్లు ది:17.10.2023వ ఉదయం గం॥10-00ల వరకు సదరు కార్యాలయం నందు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం॥4-00ల వరకు కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం నందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవదాయశాఖ వారిచే టెండర్లు తెరవబడును.

వ.నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు / ఖరీదు	పని పూర్తి చేయు కాలము
01	దేవస్థానములో అభివృద్ధి పనులు	2,50,000/-	2,500/-	రూ.500/-	రెండు నెలలు

ఏ కారణం చేతనైన కారణము తెల్పకుండా టెండర్లు తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి కలదు.

సనిమెళ్ళ కోటిరెడ్డి
కార్యనిర్వహణాధికారి